క్లుప్తంగా

గంగాలమ్మతల్లి గర్భగుడి ముఖద్వారం ఏర్పాటు



గర్భగుడి ముఖద్వారం పనులు చేపడుతున్న దృశ్యం

మునగపాక : మూలపేటలో నిర్మిస్తున్న గంగాలమ్మతల్లి గుడి నిర్మాణంలో భాగంగా సోమవారం గర్భగుడి ముఖద్వారం ఏర్పాటు పనులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మునగపాకకు చెందిన దొడ్డి స్వర్గీయ దొడ్డి అప్పారావు, చినతల్లి కుమారులు గణేష్, రమణ, గోవిందరావు కుటుంబ సభ్యులు రూ.60వేలతో ముఖద్వారానికి అయ్యే ఖర్చును భరించారు. ఈ మేరకు ప్రత్యేక పూజల నడుమ ముఖ ద్వారం ఏర్పాటు పనులు ఆలయ నిర్వాహకుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలి



మునగపాకలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మునగపాక : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి కోరారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, యు.వి.రమణమూర్తిరాజుల విజయం కోరుతూ సోమవారం రాత్రి మునగపాకలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తుంచుకొని త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలన్నారు. సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, మాజీ జెడ్పీటీసీ మళ్ల సంజీవరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు టెక్కలి కొండలరావు, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్, పార్టీ నేతలు ఆడారి కాశీబాబు, పిల్లి అప్పారావు, బొడ్డేడ మహేష్, రామారావు, మణికంఠ, మురళి ప్రచారంలో పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎస్.రాయవరం : మండలంలో కొరుప్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో పి.ధర్మవరం రూరల్ ఫీడర్ పై బుధవారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అనకాపల్లి ఈఈ కె.రాజశేఖర్ సోమవారం తెలిపారు. మంగళవారం, బుధవారం పెనుగొల్లు, ధర్మవరం గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుదన్నారు. స్థానిక సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెండు రోజుల పాటు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలన్నారు.

గాయత్రిలో నూరు శాతం ఉత్తీర్ణత

అచ్యుతాపురం : మండలంలోని గాయత్రి విద్యా సంస్థ పదవ తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేసిందని పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో కె.చంద్రిక, జి.మౌనికలకు 570 మార్కులు చొప్పున వచ్చాయని ఆయన తెలిపారు. పాఠశాల తరపున 19 మంది పరీక్షలు రాయగా, అందరూ ఉత్తీర్ణులయ్యారని, తద్వారా వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.

'కైట్స్'లో నూరుశాతం ప్రథమశ్రేణిలో...

అచ్యుతాపురం : అచ్యుతాపురం మండలంలోని కై ట్స్ విద్యా విహార్ సోమవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. పాఠశాల తరపున 22 మంది పరీక్షలకు హాజరుకాగా, అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ తెలిపారు. పాఠశాలలో చదివిన రోహిత్‌కు 583 వచ్చాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ బడులు టాప్

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. సోమవారం వెలువడిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటు గా జిల్లా పరిషత్, ప్రభుత్వ, సోషల్ వెల్ఫేర్ గురుకుల స్కూళ్లు మెరుగైన ఫలితాలు సాధించాయి. వీటిలో చదివే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు అత్యధిక మార్కులు సాధించి ఔరా అనిపించారు.

- ప్రైవేటుకు దీటుగా టెన్త్ ఫలితాల సాధన
- పలు స్కూళ్లలో నూరు శాతం ఉత్తీర్ణత

యలమంచిలి రూరల్ : యలమంచిలి పట్టణంలోని తులసీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కొత్తపేట జెడ్పీ ఉన్నత పాఠశాల,మండలంలోని జంపపాలెం జెడ్పీ స్కూళ్ల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి తమ ప్రతిభ చాటారు. తులసీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు వి.యస్విత 587 మార్కులు, యోచిత 582 మార్కులు సాధించినట్టు హెచ్‌ఎం హిమబిందు తెలిపారు. తమ పాఠశాల నుంచి 150 మంది పరీక్షలు హాజరుకాగా 133 మంది ఉత్తీర్ణులైనట్టు ఆమె తెలిపారు. 37 మంది విద్యార్థినులు 500కు పైగా మార్కులు సాధించడంతో పాటు 91 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. కొత్తపేట ఉన్నత పాఠశాల నుంచి 129 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరుకాగా 107 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాల విద్యార్థిని ఇందుగుబిల్లి పూజిత 584 మార్కులు సాధించిందని పాఠశాల ఉపాధ్యాయుడు సుసర్ల సూర్య ప్రకాష్ తెలిపారు. 25 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు పొందారన్నారు. మండలంలోని జంపపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 34 మంది విద్యార్థులు హాజరు కాగా 28 మంది ఉత్తీర్ణులైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాస్త్రి తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన మేడిశెట్టి సత్యవతి 561 మార్కులు, యలమంచిలి రమ్య 536 మార్కులు, ముత్యాల నాగశివ 533 మార్కులు, కరణం మాధవి 529, మార్కులు, గుడే విజయ 516 మార్కులు సాధించారు. మిగిలిన పాఠశాలల విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించారని ఎంఈవో మీనాక్షి తెలిపారు.

92.35 శాతం ఉత్తీర్ణత

రాంబిల్లి: పదో తరగతి ఫలితాల్లో రాంబిల్లి మండలం విద్యార్థులు 92.35 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో ఎం. సూర్యారావు తెలిపారు. సోమవారం ఆయన పదో తరగతి ఫలితాల వివరాలను వెల్లడించారు. మండలంలో 9 ప్రభుత్వ, 5 ప్రయివేట్ పాఠశాలలకు చెందిన 536 మంది పరీక్షలు వ్రాయగా 495 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. రాంబిల్లి రవీంద్ర స్కూల్‌కు చెందిన గనగళ్ల చాందిని 589 మంది మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి దిమిలి ఉన్నత పాఠశాలకు చెందిన తేలు తేజస్విని 562 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్‌గా నిలిచిందన్నారు. పెదకలవలాపల్లి ఉన్నత పాఠశాల, రాంబిల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో సూర్యారావు పేర్కొన్నారు. విద్యార్థులను ఎంఈవో అభినందించారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన కేజీబీవీ విద్యార్థినిలను ఎస్‌వో ప్రమీల అభినందించారు.

86 శాతం ఉత్తీర్ణత

మునగపాక : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మనబడి నాడు–నేడు ద్వారా మంచి ఫలితాలు సాధిస్తుంది. సోమవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల వ్యాప్తంగా 585 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరుకాగా వారిలో 506 మంది ఉత్తీర్ణులై 86 శాతం పాస్ అయ్యారని ఎంఈవోలు వేణుగోపాలరావు, శివనాయుడు తెలిపారు. మునగపాక హైస్కూల్‌కు చెందిన విల్లూరి యామిని, భీశెట్టి గీత అలాగే పాటిపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన ఆళ్ల జస్వంత్ కుమార్‌లు 600 మార్కులకు గాను 570 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. మునగపాక హైస్కూల్‌కు చెందిన టెక్కలి జయశ్రీ 569 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. నాగులాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన పల్లెల సాహితీ ప్రియ 565 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. తోటాడ హైస్కూల్‌కు చెందిన లావేటి హాసిని 562 మార్కులు సాధించారు. తిమ్మరాజుపేట హైస్కూల్ విద్యార్థులు శత శాతం ఫలితాలు సాధించారు. 24మంది విద్యార్థులకు గాను 24 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రగతి పబ్లిక్ స్కూల్ నుంచి 21మందికి గాను 21 మంది, శ్రీ ప్రణతి స్కూల్ నుంచి 13 మందికి 13 మంది, ప్రియదర్శిని పబ్లిక్ స్కూల్ నుంచి 21మందికి 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

దోసూరు ప్రభుత్వ పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత



యోచిత (582)



పూజిత (584)

అచ్యుతాపురం: పదవ తరగతి ఫలితాల్లో అచ్యుతాపురం ప్రభుత్వ పాఠశాలలు మెరిసాయి.దోసూరు ఉన్నత పాఠశాల నుంచి 24 మంది పరీక్షలు రాయగా, 24 మంది ఉత్తీర్ణత సాధించారు.ఈ పాఠశాలలో చదివిన డీఎస్ఎస్ ఎస్ చరణకు అత్యధికంగా 537 మార్కులు వచ్చాయి.ఏపీ రెసిడెన్సియల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు 98.63 శాతం ఉత్తీర్ణత సాధించారు.పాఠశాలలో చదివిన కే.రమకు 588 మార్కులు వచ్చాయి.అచ్యుతాపురం ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు 78.49 శాతం ఉత్తీర్ణత సాధించారు.పాఠశాలలో చదివిన వై.శాంతి శివానికి 584 మార్కులు వచ్చాయి.కే.జీ.బి.వి పాఠశాలలో 94.87 శాతం ఉత్తీర్ణత సాధించగా,పాఠశాలలో చదివిన ఎస్.ఝాన్సీకి 579 మంది మార్కులు వచ్చాయి.మడుతూరు పాఠశాల 77.78 శాతం ఉత్తీర్ణత సాధించగా,ఇక్కడ చదివిన మోటూరు పూజితకు 576 మార్కులు లభించాయి.కొండకర్ల ఉన్నత పాఠశాలలో 85.71 శాతం ఉత్తీర్ణత సాధించగా,ఇక్కడ చదివిన చొప్పా రమ్యశ్రీకి 567 మార్కులు వచ్చాయి.పెదపాడు ఉన్నత పాఠశాలలో 72 శాతం ఉత్తీర్ణత సాధించగా,ఇక్కడ చదివిన గొన్న భవ్యశ్రీకి 562 మార్కులు వచ్చాయి. ఖాజీపాలెం ఉన్నత పాఠశాలలో 96.55 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇక్కడ చదివిన ఇక్కడ చదివిన వారాడ భావనకు 560 మార్కులు వచ్చాయి.పూడిమడక పాఠశాలలో 64.41 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇక్కడ చదివిన కంబాల వాసవికి 559 మార్కులు లభించాయి.ఎం.జే పురం ఉన్నత పాఠశాలలో 82.81 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇక్కడ చదివిన ఇక్కడ చదివిన పీ.గాయత్రికి 548 మార్కులు లభించాయి.హరిపాలెం ఉన్నత పాఠశాలలో 76.67 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇక్కడ చదివిన ఎం.చరణకు 544 మార్కులు వచ్చాయి.ఇంటిగ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో 71.43 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇక్కడ చదివిన అప్పలనాయుడుకు 390 మార్కులు సాధించారు. అచ్యుతాపురం మండల పరంగా 999 మంది పరీక్షకు హాజరు కాగా,868 మంది ఉత్తీర్ణత సాధించి, 86.69 శాతం మేరకు ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో దేవరాయలు తెలిపారు.



జశ్వంత్ కుమార్(570)



పల్లెల సాహితి(565)

ఎస్.రాయవరం : మండలంలో సోమవారం విడుదలయిన 10 వ తరగతి పరీక్షల్లో 92 శాతంతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 15 ఉన్నత పాఠశాలల నుంచి 759 మంది విద్యార్థులు హాజరు కాగా 697 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. లింగరాజుపాలెం మహాత్మా జ్యోతిరావుపూలే పాఠశాల విద్యార్థులు, ఎస్.రాయవరం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. దార్లపూడి ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. కె.దేవిశంకర్ వరప్రసాద్ 579 మార్కులు సాధించగా, అదే పాఠశాల నుంచి కె.వెంకటపవన్‌సాయి 574 సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచారు.

కోటవురట్ల : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సర్కారు బడిలోని విద్యార్థులు సత్తా చాటారు. తమకు బంగారు భవితను ఇచ్చేందుకు కృషి చేస్తున్న జగన్‌మావయ్యకు ఉత్తమ ఫలితాలతో కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని 5 హైస్కూల్స్, ఒక కేజీబీవీ నుంచి 469 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 408 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన వై.రిషిత 572 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా జెడ్పీ హైస్కూల్ (పాములవాక)కు చెందిన పి.కామాక్షిదేవి 567, జెడ్పీ హైస్కూల్(కె.వెంకటాపురం)కు చెందిన టి.నేహాషిని 567 మార్కులతో తర్వాత స్థానాలలో నిలిచారు. స్థానిక కేజీబీవీలో శత శాతం ఉత్తీర్ణత సాధించగా ఏడుగురు 500 పైబడి మార్కులు సాధించారు. వీరిలో గొల్లి హర్షిని 540 మార్కులు, గింజల ఝాన్సీ 533, కొరుప్రోలు వాసంతి 531 మార్కులు సాధించారు.



జగదీష్(మండల టాపర్



పార్దు(571)



మండల టాపర్ దేవిశంకర్ వరప్రసాద్

గొడిచర్ల విద్యార్థి మండల టాపర్

నక్కపల్లి: సోమవారం విడుదలైన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు. గొడిచర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పి జగదీష్ 581/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. ఇతనిది దొంకాడ కొత్తూరు గ్రామం. ఇదే పాఠశాల నుంచి బాలానంద పార్దు 571 మార్కులు, వివిఎస్ఆర్ సుభాష్ 567 మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో 195 మందికి గాను 163 మంది ఉత్తీర్ణులయ్యారు. కేజీబీవీ పాఠశాలలో 32 మందికి గాను 30 మంది ఉత్తీర్ణులయ్యారు. గురుకుల పాఠశాలలో 79 మందికి 72 మంది, స్థానిక బాలికల పాఠశాలలో 89 శాతం, బాలుర పాఠశాలలో 55శాతం, దేవవరం పాఠశాలలో 83 శాతం, పెద బోదిగల్లంలో 89 శాతం, జానకయ్యపేటలో 71శాతం, రాజయ్యపేటలో 63శాతం, వేంపాడులో 87 శాతం, డీఎల్‌పురంలో 84 శాతం, చినదొడ్డిగల్లులో 82శాతం, ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో కుంచం నరేష్ తెలిపారు. ఈ ఏడాది మొత్తం 979 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరు కాగా వీరిలో 771 మంది ఉత్తీర్ణత (78.7శాతం) సాధించారన్నారు.

అట్టహాసంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నామినేషన్

- ఆర్‌వోకు నామినేషన్ పత్రాలు సమర్పించిన కంబాల జోగులు
- వేలాదిగా తరలి వచ్చిన పార్టీ శ్రేణులు
- సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సాహంగా ర్యాలీ



నామినేషన్ దాఖలు చేయడానికి సీనియర్ నేతలతో కలసి ఊరేగింపుగా వెళ్తున్న అభ్యర్థి జోగులు



అభ్యర్థి జోగులు నుదుట తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్న మహిళా నేత వెంకటలక్ష్మి



ర్యాలీ ముందు గరగల నృత్యాలు, తీన్మార్ డప్పులు



నామినేషన్ దాఖలు చేస్తున్న జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి నాగేశ్వరరావు

నక్కపల్లి : నక్కపల్లి జాతీయ రహదారి జై జగన్నినాదంతో మార్మోగింది. పార్టీ జెండాలు రెపరెపలాడాయి. సోమవారం పాయకరావుపేట అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా కంబాల జోగులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. కార్యక్రమానికి ముందుగా అభ్యర్థి జోగులు స్థానిక నాయకులతో కలసి ఉపమాక వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆయన పాదాల చెంత నామినేషన్ పత్రాలు ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పించారు. నక్కపల్లికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సీనియర్ మహిళా నేత అయిన వీసం వెంకటలక్ష్మి అభ్యర్థి జోగులు నుదుటన వీర తిలకం దిద్ది హారతులిచ్చి విజయోస్తు అంటూ ఆశీర్వదించారు. ఆమె పాదాలకు నమస్కారం చేసి ఆశీస్సులు పొందారు. కార్యకర్తలు జోగులును గజమాలతో సత్కరించారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, ఎంఎస్ఎంఈ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందు, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దత్తుడు సీత బాబుతో కలసి జోగులు మేళతాళాలు, తీన్మార్ డప్పులు, కేరళ గరగ నృత్యాలు, తప్పెటగుళ్లతో ఊరేగింపుగా నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రిటర్నింగ్ అధికారి కె.గీతాంజలికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వెదుళ్లపాలెం జంక్షన్ నుంచి నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయం వరకు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన వారితో భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ వేసి వచ్చిన జోగులును భుజాలపై ఎక్కించుకుని ఊరేగిస్తూ నినాదాలు చేశారు. డీఎస్పీ అప్పారావు పర్యవేక్షణలో సీఐలు విజయ్‌కుమార్, అప్పలరాజు, అప్పన్న, ఎస్ఐ విభీషణ్‌రావులు తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు. నామినేషన్ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీలు ఏనుగుపల్లి రత్నం, ఇసరపు పార్వతి తాతారావు, కోన లోవలక్ష్మి, అప్పలనాయుడు జెడ్పీటీసీలు గోసల కాసులమ్మ, లంక సూరిబాబు, కాకర దేవి,సిద్ధాబత్తుల దేవి,జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పైలా రమేష్, జిల్లా పబ్లిక్ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, మైనారిటీ విభాగం అధ్యక్షుడు తాజుద్దీన్, సీనియర్ నేత దనిశెట్టి బాబూరావు, వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, బొలిశెట్టి శారదాకుమారి, దనిశెట్టి బుజ్జి, పీఏసీఎస్ అధ్యక్షులు పాపారావు, మణిరాజు, రాజేష్‌ఖన్నా, సుందరలత, జేసీఎస్ కన్వీనర్ గోవిందు, సింహాచలం దేవస్థానం డైరెక్టర్ శేషారత్నం, ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కంబాల సందీప్ పాల్గొన్నారు.

ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు

నక్కపల్లి: పాయకరావుపేట అసెంబ్లీ అభ్యర్థిగా టీడీపీ తరపున మాజి ఎమ్మెల్యే వంగల పూడి అనిత సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌వో గీతాంజలికి ఆమె ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈమె వెంట అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, టీడీపీ నాయకులు వినోద్‌రాజు, జనసేన నాయకుడు గెడ్డం బుజ్జి పాల్గొన్నారు. అలాగే జైభారత్ నేషనల్‌పార్టీ(జేడీ లక్ష్మి నారాయణ పార్టీ) తరపున నక్కపల్లి మండలం డీఎల్‌పురం గ్రామానికి చెందిన దూలపల్లి నాగేశ్వరరావు ఒక సెట్ నామినేషన్ వేశారు. సోమవారం మొత్తం ముగ్గురు అభ్యర్థులు ఐదు సెట్ల నామినేషన్‌లు దాఖలు చేశారు,. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంబాల జోగులు 3 సెట్లు, టీడీపీ అభ్యర్థి అనిత ఒక సెట్, జైభారత్ నేషనల్ పార్టీ తరపున నాగేశ్వరరావు ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు ఆర్‌వో గీతాంజలి తెలిపారు.

పేటలో వార్ వన్‌సైడ్

- నూరుశాతం మేనిఫెస్టో అమలు చేసిన ఘనత జగనన్నదే
- నియోజకవర్గంలో రూ.3వేల కోట్లతో సంక్షేమ ఫలాలు
- ఓటు అడిగే హక్కు మాకే ఉంది
- ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు



నక్కపల్లిలో విలేకర్లతో మాట్లాడుతున్న అభ్యర్థి కంబాల జోగులు

నక్కపల్లి : పాయకరావుపేట నియోజకవర్గంలో వార్ వన్‌సైడ్ కాబోతోందని, మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. సోమవారం ఆయన నామినేషన్ దాఖలు చేసిన అనంతరం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోను నూరు శాతం అమలు చేసిన ఘనత మా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేనన్నారు. నవరత్నాలతోపాటు, పాదయాత్రలో గుర్తించిన సమస్యలన్నింటిని పరిష్కరించడం జరిగిందన్నారు. రెండేళ్ల నుంచి ఎమ్మెల్యేలంతా గ్రామాల్లో ప్రజల మధ్యనే తిరుగుతున్నామన్నారు. ప్రతి గడపకు వెళ్లడం జరిగిందన్నారు. ఓటుఅడిగే హక్కు మా పార్టీకే ఉందన్నారు. ప్రతి గడపలోను సంక్షేమపథకాల వల్ల లబ్ధిపొందిన వారు ఉన్నారు. లబ్దిదారుల్లో టీడీపీ, కాంగ్రెస్, బీజేపి, జనసేన , కమ్యూనిష్టులు ఉండడం విశేషమన్నారు. వీరంతా కూడా తమకు పలాన పథకం వల్ల లబ్ధి కలిగిందని చెబుతున్నారు. మా ప్రభుత్వం వల్ల లబ్ధి జరిగిందనిపిస్తేనే మా పార్టీకి ఓటు వేయాలని జగనన్న చెబుతున్నారన్నారు. ఇలా చెప్పే ధైర్యం చంద్రబాబుకు, పవన్‌కల్యాణ్‌కు ఉందా? అని ప్రశ్నించారు ఇక నియోజకవర్గంలో కూడా ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చామన్నారు గతంలో అభ్యర్థిగా పోటీ చేసిన అనిత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు, నీరు చెట్టు, ఇసుక, భూముల్లో అవకతవకలకే వారికి ఐదేళ్ల పదవీకాలం సరిపోయిందన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నక్కపల్లిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని, రూ.6 కోట్లతో నక్కపల్లి, కోటవురట్ల ఆస్పత్రులను 50 పడకల స్థాయికి పెంచి కొత్త భవనాలు నిర్మించామని అన్నారు. పాయకరావుపేట, ఎస్‌రాయవరంలలో రూ.3 కోట్లతో కొత్త పీహెచ్‌సీలను నిర్మించామన్నారు, నియోజకవర్గంలో 12 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు మంజూరు చేశామన్నారు. మెగా లేఅవుట్లలో వందలాది మంది ఒకే చోట ఇళ్లు నిర్మించుకుని జగనన్నకాలనీలుగా నామకరణం చేశారన్నారు. రూ.200 కోట్లతో జల్‌జీవన్‌మిషన్ కింద ప్రతి గ్రామంలో ఇంటింటికీ కుళాయి పథకంలో భాగంగా పైపులైన్లు, రక్షిత మంచినీటి పథకాలు నిర్మించామన్నారు. రూ.62 కోట్లతో పక్కారోడ్లు నిర్మించామన్నారు. రూ.72 కోట్లతో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు నిర్మించామన్నారు. రూ.132 కోట్లతో నాడు నేడు కింద పాఠశాల భవనాలను నిర్మించామన్నారు. నవరత్నాల పథకాల కింద నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.3వేల కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. అధికారంలోకి వస్తే చేపట్టాల్సిన అన్ని పనులు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి. సూర్యనారాయణరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ రామచంద్రరాజు, కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ చిక్కాల రామారావు, ఎస్‌రాయవరం, నక్కపల్లి మండల శాఖల అధ్యక్షులు బొలిశెట్టి గోవిందు, శీరం నర్సింహమూర్తి, పబ్లిక్ వింగ్ అధ్యక్షుడు డి.సాయిబాబా, విశాఖ డెయిరీ డైరెక్టర్ రెడ్డిరామకృష్ణ, సీనియర్‌నాయకులు జగతాశ్రీను, బలరామరాజు, జి.నర్సింహమూర్తి, జి. బాబూరావు, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ లలితారాణి, అల్లాడకొండ ఎల్లేటి సత్తిబాబు, వీసం శ్రీను, వీసంరాజు పాల్గొన్నారు.

జోగులు నామినేషన్‌కు తరలిన నేతలు

కోటవురట్ల: సోమవారం పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నక్కపల్లిలో నామినేషన్ వేసిన కంబాల జోగులుకు మద్దతుగా మండలం నుంచి వందలాదిగా వైఎస్సార్ సీపీ అభిమానులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల నుంచి ఆటోలు, బైకులపై పెద్ద సంఖ్యలో నక్కపల్లికి తరలివెళ్లారు. ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు, జెడ్పీటీసీ ఉమాదేవి, డీసీసీబీ మాజీ చైర్మన్ రామచంద్రరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారరాజా, నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, నాగేశ్వరరావు, చామంతుల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వెంకటలక్ష్మి తరలివెళ్లారు.

ఎస్.రాయవరం: పాయకరావుపేట నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంబాల జోగులు నామినేషన్‌కి మండలం నుంచి వైఎస్సార్ సీపీ అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలంలో 28 గ్రామ పంచాయితీ నుంచి ర్యాలీగా అడ్డురోడ్డు నేతలు తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జిల్లా కమిటీ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ,పాలపర్తి పాపారావు , మైలపల్లి శ్రీనివాసరావు, దూళి శ్రీనుబాబు, కొప్పిశెట్టి సత్యం, కోశెట్టి వెంకటరమణ, గాడి అప్పలనరసింహ, ఎంపీటీసీలు బాలం సూరిబాబు, శానాపతి శ్రీరాములు, చొప్పా రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు బోడిపల్లి కోదండ, మధువర్మ శ్రీరామచంద్రరాజు, కోరా జగదీష్, భీమరెట్టి అప్పారావు, కాసెపు అప్పన్న, వియ్యపు వరహాలరావు, గరగా శ్రీను, నాగంబోయిన శ్రీనివాసరావు, ఉద్దండం సూర్యనారాయణ, గొంతిన సత్యనారాయణ, వెదుళ్ల బంగారి,పేరిచర్ల శ్రీపతిరాజు, వెలగా శ్రీను, మణిరాజు,పోచిన నరేష్ తరలివెళ్లారు.



కోటవురట్ల నుంచి నామినేషన్ కార్యక్రమానికి బైకులపై ర్యాలీగా వెళుతున్న నాయకులు



ఎస్.రాయవరం మండలం నాయకుల ర్యాలీ

పాయకరావుపేట : నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు సోమవారం నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో వేసే ఎన్నికల నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి భారీగా జనం నక్కపల్లి బయలుదేరారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో మండలంలో గల 24 గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. పట్టణంలో నాయకులు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బైపాస్ సెంటర్ వరకు ర్యాలీగా బయలుదేరి అక్కడ నుంచి ఆటోలు, మోటారు బైక్‌ల పై నక్కపల్లి వెళ్లారు. మండలంలో గల 23 గ్రామాల్లో మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు జన సమీకరణ చేయగా, పట్టణంలో పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ సూరిబాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బాబూరావు, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్ అధిక సంఖ్యలో జన సమీకరణ చేసి నక్కపల్లికి తరలి వెళ్లారు. ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ బోడిపల్లి శ్రీను, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వేమగిరి లక్ష్మణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు డి.నానాజీ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పక్కుర్తి లోవకుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు దేవవరపు రాజేష్ ఖన్నా, కె.సుందరీలత, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడపాటి గోవిందు, ఎస్సీ సెల్ నాయకుడు నెలపర్తి అర్జున్, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ దోమాడ సుందర్రావు, సర్పంచ్‌లు వంగలపూడి రామారావు, కోడ కోటేశ్వరరావు, పన్నీరు బాబ్జి, మేడిశెట్టి రామగోవిందు, సకిలేటి రాము, పందిరి ధర్మాజీ, చేపల నాగమణి తాతాజీ, పడాల దివాణం, గెడ్డమూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు కొంతం నరేష్, యగదాసు శేఖర్, గూటూరు వెంకటేశ్వరరావు, పాలపర్తి సతీష్, పల్లేల లక్ష్మణ్, తమ్మిర్సి సత్యనారాయణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు కాధా రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ధనిశెట్టి బుజ్జి, సత్తిబాబు, కృష్ణార్జునరావు, తూము రమణ, రాజుబాబు, ఏఎంసీ డైరెక్టర్ పెనుమత్స నాగేశ్వరరావు, నీలాపు చిరంజీవిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గుజ్జు గోవిందరెడ్డి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి యజ్జల అన్నవరం, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకటేశ్వరరావు, పల్లేల వెంకట్, పంచాయతీ వార్డు సభ్యులు ధనిశెట్టి మహేష్, పిరాధి రాజు, జగతా శ్రీను, తుమ్మలపల్లి సతీష్ పాల్గొన్నారు.



చిక్కాల రామారావు ఆధ్వర్యంలో నక్కపల్లి బయలుదేరిన నాయకులు



పాయకరావుపేట పట్టణం నుంచి తరలిన నేతలు

శ్రీ ప్రకాష్ విద్యార్థుల విజయకేతనం



తనుశ్రీని అభినందిస్తున్న విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్

పాయకరావుపేట : సోమవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అదారి తనుశ్రీ 595/600, యల్లపు షణ్ముఖ ప్రియ 592/600 మార్కులు, కుక్కా యామిని జ్యోతిక 589/600 మార్కులు సాధించి అగ్రగాములుగా నిలిచారని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు. ప్రతి ఏటా వలే ఈ ఏడాది కూడా తమ పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. 225 మంది విద్యార్థుల్లో 135 మంది 500 పైగా మార్కులు, 62 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత నరసింహారావు, ఉపాధ్యాయులు అభినందించారు.